epaper.eenadu.net

# 528 ఎంఐజీ ప్లాట్లకు 617 దరఖాస్తులు

**అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే:** మంగళగిరి సమీపంలోని నవులూరులో నిర్మించ తలపెట్టిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ఎంఐజీ ప్లాట్ల కోసం దరఖాస్తు గడువు ఈ నెల 10వ తేదీ అర్ధరాత్రి 12 గంటలతో ముగిసింది. 81 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ టౌన్‌షిప్‌లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఎంఐజీ-2 కేటగిరిలో 239 ప్లాట్లు, 240 చదరపు గజాల విస్తీర్ణంలో ఎంఐజీ-3 కేటగిరిలో 289 ప్లాట్లు కలిపి మొత్తంగా 528 ప్లాట్లను నిర్మించనున్నారు. ఆయా ప్లాట్ల కోసం 617 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వివరించారు. గత నెల 11వ తేదీ నుంచి ప్లాట్ల కోసం బుకింగ్ ప్రారంభమవగా 240 చదరపు గజాల విస్తీర్ణంగల ప్లాట్లు కోసం 298 మంది, 200 గజాల ప్లాట్లకై 319 దరఖాస్తులు నిర్ణీత సమయానికి చేసుకున్నట్లు సీఆర్‌డీఏ అధికారులు స్పష్టం చేశారు. ప్లాట్ల సంఖ్య కంటే ఎక్కువగా దరఖాస్తులు రావడంతో లాటరీ విధానంలో ఎంపిక చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం.

Date : 12/02/2022 EditionName : ANDHRA PRADESH PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లలో పెన్షనర్లకు 5 శాతం ప్లాట్లు

» మున్సిపల్ శాఖ ఉత్తర్వులు

అమరావతి, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం మధ్యతరగతి వర్గాలకు పట్టణాల్లో నిర్మించదలచుకున్న జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్పులకు సంబంధించి అదనపు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు 20శాతం రిబేట్‌తో 10శాతం ప్లాట్లు కేటాయించాలని గతేడాది జూలై 28న విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వీటితోపాటు పెన్షనర్లకు అదనంగా మరో 5శాతం అంటే మొత్తం 15శాతం ప్లాట్లను ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఉమ్మడి కేటాయింపులు చేయాలని మున్సిపల్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

Date : 12/02/2022 EditionName : Krishna PageNo : 15